


# నిరుపేదచిన్నారినిఆదుకోండి



**వేములవాడ,ఏప్రిల్,26:ప్రజాజ్యోతి.**

మన వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బుట్టి శ్రీకాంత్ - పవిత్ర దంపతులకు పుట్టిన మూడు రోజుల ముద్దుల చిన్నారి ప్రస్తుతం తీవ్రమైన గుండె సంబంధిత వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉంది. ఈ లోకాన్ని సరిగ్గా చూడక ముందే ఆ పసి బిడ్డ ఇంత పెద్ద సమస్యను ఎదుర్కొంటుండటం మనసును కలిచివేస్తోంది.వైద్యులు ఈ చిన్నారి ప్రాణాలను కాపాడాలంటే అత్యవసరంగా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

2

## కవిత కొత్త పార్టీతో కాంగ్రెస్‌కు నష్టం లేదు

2

ఎంపీ గడ్డం వంశీకృష్ణ





## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

కొనరావుపేట, ఏప్రిల్.26(ప్రజాజ్యోతి)పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..కొనరావుపేట మండలం మంగళపల్లి, నిమ్మపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..

2

## ఎస్ఐలకు గ్రహణమా..? ఖాకీ వర్గాల్లో గుబులు

- నెల రోజుల్లో ఇద్దరు ఎస్ఐల కెరీర్‌లో కల్లోలం
- ఒకరు ఆత్మహత్య... మరొకరు సస్పెన్షన్
- అధికారులపై పెరుగుతున్న ఒత్తిడా..?
- లేక విధి నిర్వహణలో వైఫల్యమా..?
- సెలూన్ కార్మికుడిపై ఎస్ఐ దాడి.. ప్రజల్లో ఆగ్రహం
- పోలీసులను ఏం చేయలేరన్న భావనకు సీపీ బ్రేక్

2

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 26,ప్రజాజ్యోతి:**

కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇటీవలి కాలంలో జరుగుతున్న వరుస ఘటనలతో చర్చనీయాంశంగా మారింది,సాధారణంగా శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు అండగా నిలవాల్సిన పోలీస్ స్టేషన్లు ఇప్పుడు వివాదాలు,విషాదాలు,ప్రశ్నలతో వార్తల్లో నిలవడం ఆందోళన కలిగిస్తోంది,కేవలం నెల రోజుల వ్యవధిలో ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లకు సంబంధించిన రెండు సంఘటనలు పోలీస్ శాఖ ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా,ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీశాయి.ఒక ఎస్ఐ కుటుంబ విషాదాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం పోలీస్ వర్గాలను కలచివేసింది,మరో ఎస్ఐ ఓ సెలూన్ కార్మికుడిపై దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకోవడంతో సస్పెన్షన్‌కు గురయ్యారు,ఈ రెండు ఘటనలతో కరీంనగర్ టూ టౌన్,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

2





## జన గణన 2027: స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలి

**వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**వేములవాడ,ఏప్రిల్,26:ప్రజాజ్యోతి.**

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఉపాధ్యాయులకు జన గణనపై అవగాహన సదస్సు
డిజిటల్ జన గణనలో భాగస్వాములు కావాలి: ఆన్‌లైన్ స్వీయ గణనపై మున్సిపల్ చైర్మన్ పిలుపు
ఇంటి నుండే మీ జనాభా వివరాల నమోదు: వేములవాడలో స్వీయ గణన అవగాహన కార్యక్రమం
జన గణన 2027లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన ప్రక్రియను

2

# నిరుపేదచిన్నారినిఆదుకోండి

**(మొదటి పేజీ తరువాయి)**

అయితే ఈ చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుండటంతో, ఆ నిరుపేద తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుని, దాతల సహాయం కోసం వేచి చూస్తున్నారు.మీకు చేతనైనంత సహాయం చేసి ఆ కుటుంబానికి తోడ్పడండి. మీ చిన్న సహాయం కూడా ఒక అమూల్యమైన ప్రాణాన్ని కాపాడ గలరు బ్యాంక్ వివరాలు

Butti Prashanth
A/C Number :62245459408
State Bank of India
Branch :Sircilla
IFSC Code :SBIN0020140
Google pay or phone pay 9182883636 Butti Prashanth
8712161619 Butti Vamshi (Emmi)

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

వీర బ్రహ్మేంద్ర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్.

**మర్తన్నపేట గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..**

స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా ఏఎంసీ డైరెక్టర్లు బాసెట్టి నాగరాజు , అజీమ్ పాషా,మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, మాజీ జెడ్పిటిసి బంద నరసయ్య యాదవ్,గొట్టె రుక్మిణి,వివిధ గ్రామాల సర్పంచ్ లు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన గణన 2027: స్వీయ గణన ప్రక్రియను
# విజయవంతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

పట్టణ ప్రజలందరూ వినియోగించుకుని విజయవంతం చేయాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జన గణన ప్రక్రియ పై ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జన గణన ఇది అని, తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10వ తేదీ వరకు ప్రజలు తమంతట తామే ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. https://se.census.gov.in వెబ్‌సైట్ ద్వారా కేవలం 5 నిమిషాల్లో స్వీయ గణన పూర్తి చేయవచ్చని, ఈ వెబ్‌సైట్ పూర్తి సురక్షితమైనదని ఆయన స్పష్టం చేశారు.ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తర్వాత వచ్చే 11 అంకెల SE IDని భద్రపరుచుకోవాలని, మే 11 తర్వాత ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు దీనిని చూపించి ధృవీకరించుకోవాలని సూచించారు. జన గణన విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు, ఎన్యూమరేటర్లు ప్రజలకు అవగాహన కల్పించి, సర్వేలో అడిగే 34 ప్రశ్నలకు సరైన సమాచారం సేకరించాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా స్వీయ గణన చేసుకోవాలని, ఇంటింటికి వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి సమయాన్ని ఆదా చేయాలని ఆయన కోరారు. శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# ఎస్ఐలకు గ్రహణమా..? ఖాకీ వర్గాల్లో గుబులు

**(మొదటి పేజీ తరువాయి)**

కొద్ది రోజుల క్రితం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఒక ఎస్ఐ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది.టూ టౌన్ ఎస్ఐ చంద్ర శేఖర్ ఆయన భార్య ఆత్మహత్య చేసుకోవడంతో ఆ మానసిక వేదనను తట్టుకోలేక ఆయన కూడా ఆత్మహత్యకు పాల్పడడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ సమస్యలు,విధి ఒత్తిడి,మానసిక ఆందోళనలు కలిసి ఈ దుర్ఘటనకు దారితీసి ఉండవచ్చని సహచరులు అభిప్రాయపడ్డారు.పోలీస్ ఉద్యోగం అంటే కేవలం చట్టాన్ని అమలు చేయడం మాత్రమే కాదు నిత్యం ఒత్తిడి,ప్రమాదాలు,ప్రజా సమస్యలు,రాజకీయ ఒత్తిళ్లు ,కుటుంబానికి సమయం లేకపోవడం వంటి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది,అలాంటి పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో **ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది.**

**సెలూన్ కార్మికుడిపై ఎస్ఐ దాడి.. ప్రజల్లో ఆగ్రహం...**

ఒక విషాదం నుంచి కోలుకోకముందే మరో ఘటన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను వివాదంలోకి నెట్టింది. నగరంలోని దుర్గమ్మగడ్డ ప్రాంతంలో ఓ సెలూన్ కా




ర్మికుడిపై త్రీ టౌన్ ఎస్ఐ చైతన్య చందర్ దురుసుగా ప్రవర్తించి,కొట్టిన వీడియో శనివారం సోషల్ మీడియాలో వైరల్ అయింది.వీడియో చూసిన ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ప్రజలకు రక్షకులా లేక భయపెట్టేవారా అంటూ ప్రశ్నిస్తున్నారు.సాధారణ కార్మికుడిపై అధికారం ప్రదర్శించడం ఏమిటని మండిపడుతున్నారు.

**ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా..?**

తెలంగాణ పోలీస్ శాఖ "ఫ్రెండ్లీ పోలీసింగ్" అనే నినాదంతో ప్రజలకు చేరువవుతోంది.అయితే కొందరు అధికారుల ప్రవర్తన ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. సెలూన్ కార్మికుడిపై దాడి ఘటన, ప్రజల్లో "ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా?" అనే ప్రశ్నలను రేకెత్తించింది.

**కమిషనర్ గౌస్ ఆలం కఠిన నిర్ణయం...**

ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం త్రీ టౌన్ ఎస్ఐ చైతన్య చందర్ ని సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రజలతో అనుచితంగా ప్రవర్తించే అధికారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.ఈ నిర్ణయం ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచింది,తప్పు చేసినవాడు పోలీస్ అయినా శిక్ష తప్పదు అనే సందేశాన్ని కమిషనర్ స్పష్టంగా ఇచ్చారు. సామాజిక వర్గాలు,ప్రజాసంఘాలు,సాధారణ పౌరులు కమిషనర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

**"మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు?" అన్న అహంకారానికి చెక్...**

కొంతమంది అధికారుల్లో మేము పోలీసులం మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు,అనే భావన పెరుగుతోందనే విమర్శలు తరచూ వినిపిస్తుంటాయి.అలాంటి అహంకారానికి ఈ సస్పెన్షన్ గట్టి హెచ్చరికగా నిలిచింది.

**అధికారులపై మానసిక ఒత్తిడి పెరుగుతోందా..?**

ఒక ఎస్ఐ ఆత్మహత్య, మరో ఎస్ఐ సస్పెన్షన్ ఈ రెండు సంఘటనలు పోలీస్ శాఖలో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని కూడా ప్రతిబింబిస్తున్నాయి. విధి ఒత్తిడి,కుటుంబ సమస్యలు,నిద్రలేమి,నిరంతర అప్రమత్తత, సామాజిక ఒత్తిళ్లు పోలీస్ అధికారులపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి.వారికి కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్య సహాయం,విశ్రాంతి వంటి అంశాలు అత్యవసరంగా మారాయని చెప్పుకోవచ్చు,

**ప్రజల్లో చర్చ...**

వరుసగా జరిగిన ఈ ఘటనలతో నగర ప్రజల్లో ఒకే చర్చ సాగుతోంది,ఇంకా ఎవరికి ఏం జరుగుతుందో?"పోలీస్ వ్యవస్థలో అంతర్గత సమస్యలున్నాయా?"అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**శాఖ ప్రతిష్ఠను కాపాడుకోవాల్సిన సమయం**

ఒక్కో అధికారి ప్రవర్తనే మొత్తం పోలీస్ శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుంది.మంచి అధికారులు ఉన్నంత వరకు ప్రజల్లో విశ్వాసం నిలుస్తుంది. కొందరి తప్పిదాల వల్ల మొత్తం శాఖ చెడ్డపేరు తెచ్చుకోకూడదు.పోలీస్ అంటే ప్రజల రక్షకుడు. సమాజం పోలీసు శాఖపై ఉంచే విశ్వాసమే ఆ వ్యవస్థకు అసలైన బలం.ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రతి పోలీసు అధికారి క్రమశిక్షణతో, మానవత్వంతో,బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కవిత కొత్త పార్టీతో కాంగ్రెస్‌కు నష్టం లేదు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి-** :పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేస్తున్న కొత్త పార్టీపై స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్థాపించిన పార్టీని బిఆర్ఎస్ అనాలా, టిఆర్ఎస్ అనాలా అన్న గందరగోళంలో ప్రజలు ఉన్నారని అన్నారు. కొత్తగా కవిత ఏర్పాటు చేస్తున్న పార్టీతో కాంగ్రెస్‌కు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ అయినా, టిఆర్ఎస్ అయినా పరిస్థితి ఒకటేనని, ఆ పార్టీలో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. అలాగే కల్వకుంట్ల తారక రామారావు అహంకారం కారణంగానే కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలు జరిపి సానుకూల నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. కార్మికులకు భరోసా కల్పించడంతో సమ్మె విరమించారని, ప్రజా ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెలను BRS పట్టించుకోలేదని విమర్శించిన ఎంపీ, కవిత కొత్త పార్టీతో కాంగ్రెస్‌కు ఎలాంటి నష్టం లేదని, అది బిఆర్ఎస్ ఓట్లను చీల్చుతుందని అభిప్రాయపడ్డారు.

# దొరికిన ఫోన్ పోలీసులకు అప్పగింత

**ముత్తారం ఏప్రిల్ ,26 (ప్రజా జ్యోతి)** మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మల్యాల వెంకట్రాజం సేటు కిరాణా వ్యాపారి నిజాయితీ చాటుకున్నారు. మల్యాల వెంకట్రాజం గోదావరిఖని వెళ్లి ముత్తారం వస్తుండగా గోదావరిఖనిలోని గంగానగర్‌లో ఫోన్ దొరికింది.సుమారు రూ.20వేల విలువ గల ఈ ఫోన్ ను మానవతా దృక్పథంతో ముత్తారం ఎస్.ఐ ఎన్.రవికుమార్‌కు వెంకట్రాజం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రవి కుమార్ వెంకట్రాజంను అభినందించారు. బాధితున్ని పిలిపించి ఫోన్ అప్పగించడం జరుగుతుందని ఎస్.ఐ తెలిపారు.




సమాజంలో వెంకట్రాజం లాంటి నిజాయితీ గల వ్యక్తులు ఉండటం అభినందనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ఐ సుధాకర్, చంద్రమౌళి కానిస్టేబుల్ అశోక్, వెంకట్ రెడ్డి సుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత
# జయంతి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -26 (ప్రజాజ్యోతి)** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, సీపీఓ శ్రీనివాసాచారి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న సీఐకి సన్మానం

**ఇల్లందకుంట ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఇల్లందకుంటలో ఆయనకు సన్మానం చేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో సత్కరించి, దేవుని చిత్రపటాన్ని బహుకరించారు. రాముల వారి కళ్యాణానికి సంబంధించిన ముత్యాల తాళంబ్రాలు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ రామారావు మాట్లాడుతూ... సీఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రూరల్ పరిధిలోని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేశారని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజల్లో భద్రతాభావం పెంపొందించారని అన్నారు.ఇల్లందకుంట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూసారని కొనియాడారు. అలాంటి అధికారి బదిలీ కావడం బాధాకరమని తెలిపారు.

# జనాభా గణన–2026-27లో ప్రజలు చురుకుగా పాల్గొనాలి

- జనాభా గణన–2026-27లో ప్రజలు చురుకుగా పాల్గొనాలి*
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్*



**వేములవాడ,ఏప్రిల్.26:ప్రజాజ్యోతి.** జనాభా గణన-202627లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజలకు సూచించారు.. ఆదివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనాభా గణన-202627 కార్యక్రమన్నీ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 2011 తర్వాత మళ్లీ 2026లో జనాభా గణన ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు "సెల్ఫ్ ఎన్యుమరేషన్" (Self Enumeration) ద్వారా ప్రజలు ఆన్‌లైన్‌లో తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. అనంతరం మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ఇళ్ల గణన మరియు కుటుంబాల వివరాలను సేకరిస్తారని తెలిపారు. తదుపరి దశగా 2027 ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 28 వరకు పూర్తి స్థాయి జనాభా గణన నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ గణనలో మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయని, ఇందులో వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, నివాస పరిస్థితులు, కుల వివరాలు వంటి అంశాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, ఆర్థిక చట్టం కింద కూడా ఈ వివరాలు వెల్లడించబడవని స్పష్టం చేశారు. ప్రతి 800 జనాభాకు లేదా 200 నుండి 250 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్ నియమించబడతారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటి కీలక అంశాల్లో ఈ గణాంకాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. . ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టిందని, కేంద్రం కూడా బీసీల లెక్కలు సేకరిస్తే ఆ వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సముచిత న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. వేములవాడ నియోజకవర్గ ప్రజలందరూ జనాభా గణన కార్యక్రమంలో పాల్గొని, ఎన్యుమరేటర్లకు సరైన వివరాలు అందించి సహకరించాలని కోరారు...



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చొప్పదండి, ఏప్రిల్ 26 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గుమ్లాపూర్,కొలిమికుంట, చాకుంట, వెదురుగట్ట గ్రామాలలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సంఘ పర్సన్ ఇంచార్జి జమున రాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్, గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్, కొలిమికుంట గ్రామ సర్పంచ్ చొక్కాల్ల తిరుపతి,వెదురుగట్ట గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్ లు ఆయా గ్రామాల్లోని కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, సిబ్బంది మోహన్, మహబూబ్ అలీ, మాజీ డైరెక్టర్ లు లంబు రాజిరెడ్డి, సత్తు నర్సయ్య, మంగళరపు మల్లారెడ్డి లు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహప్రవేశాలు నిర్వహణ

**ముస్తాబాద్, ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ చీకోడ్ గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఎనగందుల శ్రీహిత-శ్రీకాంత్ సుంచు శ్రీదేవి-ఇశ్వర్ నిర్మించుకున్న కొత్త ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు , చీకోడ్ సర్పంచ్ బొమ్మెనా అంజనేయులు , మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి , ఉపసర్పంచ్ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.అదేవిధంగా చీకోడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి , కరెడ్ల కొండల్ రెడ్డి , మాజీ సర్పంచ్ రమణా రెడ్డి , బద్దిపడిగా అనిల్ రెడ్డి , సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భాను , ఎన్ ఎస్ యు ఐ నాయకులు మీరు దొడ్డి భాను , డిష్ కొండల్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు బండారి సాయి , అడ్వకేట్ వాతపు మౌళి , సుంచు రాజు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు స్వంత ఇల్లు కల కలసి నిజమవుతోందని, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.

## రేపాక రజకసంఘం మాడెలయ్య గుడికి లక్ష రు,ల విలువ గల హైమాష్ లైట్లు ప్రారంభం



**ఇల్లంతకుంట ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామ మాదేలయ్య గుడికి పంచాయతీ నిధులతో* లక్ష విలువ గల హైమాస్ లైట్లు సర్పంచ్ కాత మల్లేశం ప్రారంభించారు ఈ సందర్భంగా మల్లేశంమాట్లాడుతూ మానకొండూరు ఎం ఎల్ ఏ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుంచుతానని తెలిపారు మహేష్ సతీష్ తిరుపతి మమత యాదగిరి శ్రీనివాస్ పాషా కులస్తులు అంతగిరి కనుకయ్య జెల్ల శ్రీనివాస్ అంతగిరి లక్ష్మి రాజాం తడకపెల్లి పోచయ్య లచ్చయ్య లింగం పెల్లి శేఖర్ అంతగిరి అనిల్ మండయ్య కనుకయ్య పెతేమ్ రాజు దిలీప్ పంచాయతీ కారోబారి బాబు హెల్పర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు



**చొప్పదండి, ఏప్రిల్ 26 ( ప్రజాజ్యోతి):** వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు చొప్పదండి వైశ్య భవన్ లో మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, విశేష పూజలు చేశారు. అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. అధిక సంఖ్యలో మహిళలు, వైశ్యసంఘం పాల్గొన్నారు.

చిత్రపటాలకు పాలాభిషేకం

వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని రాష్ట్ర పండుగ గా గుర్తించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలవ సుజాత చిత్రపటాలకు వైశ్య భవన్ లో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**కోనరావుపేట, ఏప్రిల్ .26(ప్రజాజ్యోతి)**కోనరావుపేట మండలం, పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం 1 వెయ్యి రూపాయల నగదు మరియు సుద్దాల గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు 25 kg ల బియ్యం అందజేశారు. సందర్భంగా బాధ్యత కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూష@అనిల్ కుమార్, ఉప సర్పంచ్ వాసంపెల్లి.శ్రీనివాస్, వార్డు సభ్యులు జాగిరి.కిరణ్, చిద్రవేని.నరేష్, మోకేనపెల్లి. బాలరాజు,అర్జున్ చందు, రాములు,వాసరయ్య గ్రామస్థులు పాల్గొన్నారు..

## సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ



**గంభీరావుపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల అధ్యక్షులు బరిగెల బిక్షపతి. భవన నిర్మాణ కార్మిక జిల్లా నాయకులు గీసా బిక్షపతి. సిఐటి కార్మికులు భూదయ్య. కృష్ణ. రవి. సకులవ్వ..రాజనర్స్, ఎల్లవ్వ, నాంపల్లి. సాయిలు, దేవయ్య లతోపాటు పలువురు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## దొంగతనం చేస్తున్న వ్యక్తిని అరెస్ట్

**సి ఐ ఓ వెంకటేష్**



**గంభీరావుపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండల కేంద్రంలో చెందిన వ్యక్తిఆలయంలో, ఇండ్లలో దొంగతనాలు చేసిన కేసులో వ్యక్తి అక్కపల్లి సంతోష్,అరెస్టు రిమాండ్ కు తరలింపు, గంభీరావుపేట మరియు ఎల్లారెడ్డిపేట స్టేషన్ పరిధిలో పలు ఆలయాల్లో మరియు ఇండ్లలో దొంగతనాలు పాల్పడుతున్న అక్క పల్లి సంతోష్, మున్నూరు కాపు గ్రామం గంభీరావుపేట అతని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎల్లారెడ్డిపేట సీఐ . ఓ.వెంకటేష్,గంభీరావుపేటఎస్సై పి. అనిల్ కుమార్ తెలిపారు. వారితో పాటు పోలీసు సిబ్బందిపాల్గొన్నారు.

## స్వీయ గణనలో పాల్గొనండి

**తహసీల్దార్, ముస్తాబాద్**

**ముస్తాబాద్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):**ఆదివారం, 26 ఏప్రిల్ 2026న ముస్తాబాద్ మండలంలో జనాభా గణన కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన ప్రక్రియను తహసీల్దార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రముఖుల స్వీయ గణన నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, "భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అత్యంత ముఖ్యమైన కార్యక్రమాలలో ఎన్నికలు మరియు జనాభా గణనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ప్రతి 10 సంవత్సరాలకు నిర్వహించే జనాభా గణన ద్వారా సేకరించే సమాచారం దేశ ప్రణాళికలు, సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి అవసరాలకు ఎంతో కీలకంగా ఉపయోగపడుతుంది" అని తెలిపారు. ఈసారి జనాభా గణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడనుందని, అందులో భాగంగా స్వీయ గణనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇల్లు మరియు కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం ద్వారా ఖచ్చితమైన సమాచారం అందించవచ్చని వివరించారు. అలాగే, ప్రజలు అందించే సమాచారం పూర్తిగా రహస్యంగా ఉంచబడుతుందని స్పష్టం చేశారు.స్వీయ గణన ఈ నెల 26వ తేదీ నుండి జూన్ 10, 2026 వరకు కొనసాగుతుంది.

## అంబేద్కర్ విగ్రహ కమిటీ ఎన్నిక

**జమ్మికుంట,ఏప్రిల్26 ( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం లో అంబేద్కర్ విగ్రహ కమిటీని ఏర్పాటు చేశారు. 1వార్డు,2వార్డు కౌన్సిలర్లు పోలు దివ్యబిక్షపతి, సెకండ్ వార్డ్ కౌన్సిలర్ పోల్నేని శిల్పవేణు రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా మారేపల్లి అజయ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కిరణ్, సంపత్, ఎండి సలీం, వీరస్వామి నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్,రాజశేఖర్, కోశాధికారిగా జనార్దన్ ముస్తఫా, ప్రచార కమిటీ కార్యదర్శిగా ప్రభాకర్,సమ్మిరెడ్డి.. కమిటీ సభ్యులుగా సముద్రాల క్రాంతి కుమార్, నాగరాజు, అరుణ్ కుమార్, మారేపల్లి అంజి, రావుల మధు, మేడి మహేందర్, నెల్లి అశోక్, తలగంపరాజు, సముద్రాల విజయ్, అక్బర్ బాషా..అంబేద్కర్ ఆశయాలను గ్రామ స్థాయిలో మరింతగా విస్తరించేందుకు ఈ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.



## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్



**కొనరావుపేట, ఏప్రిల్.26(-ప్రజాజ్యోతి)** మనిషి విలువల కంటే డబ్బు గొప్పది కాదని నిరూపిస్తూ ఒక ఆటో డ్రైవర్ తన మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన శనిగరపు పరుశరాములు. ఆటోలో ప్రయాణించిన నాగారం గ్రామానికి చెందిన మేకల రజిని పొరపాటున 20వేల విలువైన సెల్ఫోన్ మర్చిపోవడంతో గమనించిన డ్రైవరు తన దగ్గర ఉంచుకోకుండా యజమానికి తిరిగి అందజేశారు. ఈ ఘటన స్థానికంగా అందరి ప్రశంసలు అందుకున్నది సాధారణ జీవితం గడిపే ఆటో డ్రైవర్ ఇంత నిజాయితీతో ప్రవర్తించడం సమాజానికి ఆదర్శంగా నిలిచాడు. అతని నిజాయితీ మానవత్వం చూసి స్థానికులు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి మంచి మనసున్న వ్యక్తులు సమాజంలో ఉండటం వల్లే మనుషుల మధ్య నమ్మకం ఇంకా నిలిచి పలువురు పేర్కొన్నారు.



## హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రికల పంపిణీ

**రాయికల్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :**రాయికల్ పట్టణంలోని 2 వ, 11వ వార్డులోతో పాటు మరిన్ని వార్డులలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆదివారం ఇంటింటికీ తిరిగి మహిళలకు తిలక ధారణ చేస్తూ పంపిణీ చేశారు.ఈ నెల 28042026 (మంగళవారం) రోజున స్థానిక శిశుమందిరంలో సాయంత్రం 5:30 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు ఈ ఆధ్యాత్మిక మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. హిందూ బంధువులందరూ ఈ సమ్మేళనంలో సకుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా శ్రీశ్రీశ్రీ రాధ మనోహర్ దాస్, శ్రీమతి మచ్చ జ్యోత్స్న శశిధర్, శ్రీ జిన్న సత్యనారాయణ రెడ్డిలు విచ్చేస్తున్నారు అన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి సభ్యులు ఎనుగందుల రమేష్, దాసరి గంగాధర్, తోపారపు రవి, ఎద్దండి రాజు రెడ్డి, బొడగం శ్రీకాంత్ రెడ్డి, కొక్కుల రంజిత్, నివేదితా రెడ్డి, లక్ష్మీ, రంజిత్ రెడ్డి,జలపతి రెడ్డి, సామల్ల సతీష్, అంజలి, శైలజ, చెంగిలి మహేష్, కొట్టూరి రమేష్ వివిధ వార్డుల సమితి సభ్యులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కథలాపూర్, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** మండలంలోని దూలూరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎస్ఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచ్ రజియా అజీమ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మధ్య దళారులకు ధాన్యం అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గొల్లపెల్లి ఏప్రిల్ 26ప్రజాజ్యోతి**



గొల్లపెల్లి మండలం అబ్బపూర్ గ్రామంలో గురువారం రోజున బిట్ ఓపెన్ చేస్తున్నామని సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కి ఫోన్ ధ్వారా సమసరం అందించానని ప్రమీల అన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై పనిగట్టుకుని దుష్ప్రచారం చేయడం ఇకనైనా ఆపండి అని గొల్లపెల్లి మండల్ యూత్ అధ్యక్షులు పురంశెట్టి గౌతమ్ రాజు అన్నారు కొనుగోలు కేంద్రంలో బస్తాల కొద్దీ వడ్లు కటింగ్ చేశారని నిరూపించే దమ్ముందా అసత్యపు ప్రచారాలు మానుకొని ప్రభుత్వంతో కలిసి పని చేయండివడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం గురించి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ తో సహా పాలకవర్గానికి సమాచారం ఇచ్చినప్పటికీ కావాలనే ప్రజా ప్రభుత్వం పై పనిగట్టుకుని బిఆర్ఎస్ నాయకులు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని కొనుగోలు కేంద్రం సెంటర్ ఇంచార్జ నగేష్ ట్యాబ్ ఆపరేటర్ ప్రమీల ఆరోపించారు గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో ఈ నేల 23 వ తేదీ గురువారం రోజున ప్యాక్స్ గొల్లపల్లి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్యాక్స్ సీఈఓ సూచనల మేరకు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గనికి 23 వ తేదీన 3 గంటలకు కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని కాబట్టి అందుబాటులో ఉండాలని ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని అన్నారు అయితే 23వ తేదీ గురువారం రోజు మేము అందుబాటులో ఉండమని వేరే రోజు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకుందమాని ఉప సర్పంచ్ అనడంతో ఇది ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్రారంభించడం జరుగుతుందని కచ్చితంగా మీరు అందుబాటులో ఉండాలని వారికి తెలిపామని ట్యాబ్ ఆపరేటర్ ప్రమీల అన్నారు అయితే గురువారం రోజు కొనుగోలు కేంద్రం ప్రారంభ హాజరుకాని సర్పంచి ఉప సర్పంచ్ మరియు మిగతా పాలకవర్గ సభ్యులు కావాలనే ఉద్దేశపూర్వకంగా ఏఎంసీ చైర్మన్ మరియు కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సర్పంచు ను అవమానించారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ను ఓర్వలేక ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేయటంలో బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు వెన్నుతో పెట్టిన విద్య అని అన్నారు ఇకనైనా దృప్రసారం మానుకోవాలని సూచించారు అలాగే కొంతమంది రైతులకు బస్తాల కొద్ది వడ్లు కటింగ్ చేశారని ఆరోపించిన బిఆర్ఎస్ నాయకుల మాటల్లో నిజం లేదని అన్నారు అసత్యపు ప్రచారాలు చేయటం మానుకోవాలి ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకొని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు సహకరించాలని ఈ సందర్భంగా గౌతమ్ రాజు బిఆర్ఎస్ నాయకులకు సూచించారు

## నీటిలో సరదా ప్రాణాధికంగా మారింది



**గొల్లపెల్లి ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :**గొల్లపెల్లి మండలం లోత్తునూరు గ్రామం లో విషాదం బుగ్గారం మండలం బీర్సాని గ్రామానికి చెందిన కాంపెల్లి రితేష్ 13 సంవత్సరాలు తండ్రి లేట్ సంపత్ అనే బాలుడు గొల్లపల్లి మండలం లోతునూరు గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యాడు ఈ రోజు అందాద మధ్యాహ్నం 1:00 గంటకు స్నేహితులతో కలిసి లోతునూరు గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో ఈత కొట్టడానికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించినాడుఈ మృతుని తల్లి కాంపల్లి మానస ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారుప్రజలు ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా అనుభవం లేని వారు బావులు చెరువులు వంటి నీటి వనరుల్లో ఈత కొట్టకుండా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు



## ఇటిక్యాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

**రాయికల్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** :రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌడ శెట్టి ముత్యంపేట నర్సాగౌడ్ తన బృందంతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనం వండి నెత్తిపై ఎత్తుకుని పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ పిల్లలు, కుటుంబ సభ్యులు సుఖశాంతులతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, కౌడిన్య యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు సందడిగా సాగాయి.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,

**ఎండపల్లి, ఏప్రిల్ 26,ప్రజా జ్యోతి :**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరిగింది, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట ఉన్నత పాఠశాలలో.2005 06 బ్యాచ్ పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.దాదాపు 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా గత మధురస్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ సందడిగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. జన్మనిచ్చిన తల్లిదండ్రులతోపాటు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతోనే గురువులు విద్య నేర్పుతారని చెప్పారు. విచ్చేసిన గురువులు మాట్లాడుతూ,తాము విద్యా బుద్ధులు నేర్పిన మా చిన్నారులు, ఉన్నత స్థితిలో ఉంటే మాకు అంతకన్నా కానిది ఏముందని, మమ్మల్ని కార్యక్రమానికి పిలిచి ఆహ్వానించడం మరుపురానిదన్నారు, అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను మేమొం టోలతో, శాలువాతో ఘనంగా సత్కరించారు,రాజేశం ,శ్రీనివాస్ ,శంకర్ , మల్లేశం ,పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు,



## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**రాయికల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :**రైతులకు సౌకర్యవంతంగా వరి విక్రయాలు జరగేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధిలోని మహితాపూర్, రామాజీపేట, మూటపెల్లి, కొత్తపేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ రిజిస్ట్రార్ & పర్సన్ ఇన్‌చార్జి సాయికుమార్‌తో పాటు సంబంధిత గ్రామాల సర్పంచులు తలారి నాగమణి, బెజ్జంకి మోహన్, సంగెం కీర్తనరమేష్, మీనుగు రాజగంగుఅంజయ్య ప్రారంభించారు. రవి కుమార్, మోహన్ రెడ్డి,భూమరాజం, రైతులు, అధికారులు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## సెన్సెస్ 2027 సర్వే యందు పాల్గొన్న తహసీల్దార్ సురేష్ కుమార్


**ఇల్లంతకుంట ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో సెన్సెస్ 2027 సర్వే లో భాగంగా తహసీల్దార్ సురేష్ కుమార్ ముస్కానపేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు , మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎలగందుల ప్రసాద్ ఇంటికి వద్దకు వెళ్లి సెల్ఫ్ ఏనుమరేషన్ లాంచ్ చేయడము జరిగింది మరియు వారి యొక్క సెల్ఫ్ ఏనుమరేషన్ సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ అయిందని తెలిపారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సమస్త మండలం లోని ప్రజలు అందరు గూగుల్ యందు se. census.gov. in అని టైపు చేయగానే సెల్ఫ్ ఏనుమరేషన్ రాగానే, అందులో వివరాలు నమోదు చేసిన పిదప సబ్మిట్ చేస్తే సక్సెస్ ఫుల్ అని వచ్చి ఒక ID నంబర్ వస్తుందని అట్టి ID number సర్వే టీం వారకి సమర్పించాలని సర్వే టీం వారు వచ్చే నెల మే 11 తేది నుండి ప్రారంభం అవుతుందని



అందరూ ఈ సర్వేలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు .ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు

- కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- కొత్తపల్లిలో 3 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు



**గంభీరావుపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి);**కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు అని ఇందిరమ్మ ఇండ్ల అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు. ఆదివారం రోజున గంభీరావుపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో మూడు ఇందిరమ్మ ఇండ్ల గృహాలను ప్రారంభించి వారికి సారే సీరే లను పర్ష హన్మాండ్లు అందించారు ,రెండో విడతలో 3500 ఇండ్లు సిరిసిల్ల నియోజకవర్గము కు మంజూరుకానున్నాయన్నారు, పార్టీలకు అతీతంగా ఇందిర ఇండ్లను మంజూరు చేస్తున్నామని అదేవిధంగా అన్ని ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయనున్నట్లు పర్ష హన్మాండ్లు తెలిపారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఉచిత బస్ సౌకర్యం, తెల్ల రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని అతి త్వరలో లక్ష మందికి కొత్త పింఛన్లు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంమంజూరు కు ఏర్పాట్లు జరుగుతున్నాయని పర్ష హన్మాండ్లు తెలిపారు, ఎన్నికల్లో ఇవ్వని హామీలు కొత్త పథకాలు కూడా రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టారని అందులో సన్న బియ్యం పథకము ఒకటన్నారు, ఇంకా ఇందిరమ్మ సామూహిక ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా తీసుకొస్తున్నారని, ఇది పేదలకు ఒక వరం లా ఉపయోగపడుతుంది అన్నారు, నూతనంగా గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కాన్స్టెన్సీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పంపించిన సారే సీరే లను కాంగ్రెస్ నాయకులతో కలిపి లబ్ధిదారులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, ఏఎంసి డైరెక్టర్ ఆజం, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజు గౌడ్, సీనియర్ నాయకులు ఎలుక రాజు, చింతల అనిల్ కుమార్, పెద్దూరు దేవయ్య, కాజా, ఎదుల్ ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాడుగుల మానస స్వామి, మౌనిక శ్రీకాంత్, స్వప్న శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన–2027లో స్వీయ గణన పూర్తి చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** జనగణన-2027లో భాగంగా ఆదివారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అందరూ జనగణనలో భాగంగా తమ కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు చురుకుగా పాల్గొని బాధ్యతగా వివరాలు నమోదు చేసుకోవలని పిలుపునిచ్చారు.

## ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతి

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో బొప్పాపూర్ గల ఈ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్య వైశ్యుల దైవం వాసవి మాత జయంతి వేడుకలు ఉమ్మడి గ్రామాలలో వాసవి మాత దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఆలయంలో పూజలు నిర్వహించి కల్చ పూజ ,అభిషేకం తదితర పూజలు నిర్వహించి ఆర్యవైశ్యులు సమైక్యంగా ర్యాలీ నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు .ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుచేపూరి రాజేశం ,లక్ష్మణ్ ఆర్యవైశ్య సంఘం మహిళా పాల్గొని వాసవి మాతకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ గొల్లపల్లి ఆర్య వైశ్యులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**కొనరావుపేట, ఏప్రిల్ .26(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం, పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం 1 వెయ్యి రూపాయల నగదు మరియు సుద్దాల గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు 25 kg ల బియ్యం అందజేశారు. సందర్భంగా బాధ్యత కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూష@ అనిల్ కుమార్, ఉప సర్పంచ్ వాసంపెల్లి.శ్రీనివాస్, వార్డు సభ్యులు జాగిరి.కిరణ్, చిద్రవేని. నరేష్, మోకేనపెల్లి.బాలరాజు,అర్జున్ చందు, రాములు,వాసరయ్య గ్రామస్థులు పాల్గొన్నారు..

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం



**కొనరావుపేట, ఏప్రిల్.26(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులచే శివ శంకర స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి రోజున నిర్వహించే ఈ కళ్యాణ వేడుకకు చుట్టుపక్కల గ్రామాల ఉన్న ప్రజలు ప్రజా ప్రతినిధులు తరలివచ్చి స్వామివారి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు కళ్యాణం అనంతరం పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు .ముగ్గులు పోసిన సర్పంచ్


**కాల్వ శ్రీరాంపూర్**
**ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మోట్లపల్లి గ్రామంలో. ఇందిరమ్మ ఇండ్లకు. స్థానిక సర్పంచ్ .తుల మనోహర్రావు. ఆదివారం రోజున ముగ్గులు పోశారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు. పోగుల రమేష్ .గాదర్ల శారద ముండయ్య. బెజ్జాల మానస రవి .గాజర్ల రాజకుమార్ .బుర్ర రవి .రామచంద్రం. పీక శంకర్. పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా స్మశానంలో పోచమ్మ విగ్రహాల ఏర్పాటు

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండలంలో ని వెంకటాపూర్ గ్రామంలో అనుమతి లేకుండా స్మశాన వాటికలో పోచమ్మ విగ్రహాలను గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నాలుగైదు రోజుల క్రితం రాత్రికి రాత్రి ఏర్పాటు చేశారుదీన్ని గ్రామస్తులు వ్యతిరేకించారు. అభ్యంతర వ్యక్తం చేస్తూ అన్ని కుల సంఘాల పక్షాన స్థలాల స్థలాలు ఉన్నాయని తమ కూడా స్థలం కావాలని ఒక వర్గం భావించి సదరు స్థలంలో పోచమ్మ విగ్రహం ఏర్పాటు చేశారు. సంఘటన జరిగింది నాలుగైదు రోజుల క్రితం గ్రామస్తులు రెవెన్యూ అధికారి కార్యాలయం తాసిల్దార్ సుజాతకు ఫిర్యాదు చేశారు. వెంకటాపూర్లో ప్రధాన రహదారిని అనుకోని సర్వే నంబర్ 494లో 13 గుంటల పరంపు భూమి స్మశాన వాటిక పేరట 2006లో రిజిస్ట్రేషన్ అయిందని సదర్ భూమి గ్రామస్తులు సర్వే నంబర్లు ఉన్న స్థలంలో స్మశాన వాటికను ఏర్పాటు చేసి 494లో ఉన్న స్థలాన్ని స్నానాలు చేయడానికి ఉపయోగిస్తున్నామని పై గ్రామస్తులు అందరికి చెందిన సామాజిక ఆస్తిగా స్థలం అని ఫిర్యాదు చేశారు దీంతో రెవెన్యూ డిపార్ట్మెంట్ తరపున ఆర్ఐ శ్రావణ్ శనివారం విగ్రహాల ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించి రెవెన్యూ రికార్డులో స్మశాన వాటికి ఉన్నట్టు ఆన్లైన్లో ఉన్నాయని రెవెన్యూ అధికారులు శ్రవణ్ తెలిపారు . అధికారుల అనుమతి లేకుండా పెట్టిన విగ్రహాలపై వ్యక్తులపై చట్టరీత్య చర్య తీసుకుంటామని పెట్టినందుకు శనివారం లోగా తొలగించకపోతే తామే తొలగిస్తామని తాసిల్దార్ సుజాత తెలిపారు .



## ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీలో సెల్ఫ్ ఎనిమరేటర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన తాసిల్దార్ సుజాత

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో ఆదివారం రోజున సెల్ఫ్ ఎన్నమారేటర్ కార్యక్రమాన్ని జనాభా గణాన ప్రతి వ్యక్తి తన సొంత ఇంట్లో ఉండి తన సెల్ఫోన్ ద్వారా చేసుకోవడానికి వీలుగా ఆపును ఓ పెన్ చేసి ప్రారంభించిన ఎల్లారెడ్డిపేట మండల తాసిల్దార్ సుజాత.



## శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

**ముస్తాబాద్, ఏప్రిల్ 26( ప్రజాజ్యోతి):**ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభోగంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు నిర్వహించబడినవి. వాసవి మాత ఉత్సవమూర్తితో పురవీధులలో ఊరేగింపు నిర్వహించి, అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేసి, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్, వైశ్య ప్రముఖులు పప్పుల శ్రీకాంత్, కూర బిక్షపతి, గందె చంద్రం, గందె రమేష్, బండారి సత్తయ్య, ఉప్పల చంద్రం, నార్ల శ్రీనివాస్, బొందుగుల శ్రీనివాస్, కూర నగేష్, మురికి వెంకటేశం, రాజూరి పెంటయ్య, కాసనగట్టు అంజయ్య, గందె రవి, గంప సుధాకర్, మేడిశెట్టి సోమరాజు, పడమటింటి శంకరయ్య, నార్ల సతీష్, ఉప్పల అనిల్, కోటగిరి సతీష్, బండారి రమేష్, బొందుగుల రాజు, అయితే నందు, అలాగే దొంతుల శ్రీనివాస్, దొంతుల దినేష్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ఆర్యవైశ్య మహిళలు, యువజన సభ్యులు, వైశ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు.

# ఘనంగా వాసవి మాత జయంతి

- `కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్*
- `వాసవి మాత బోధనలు సమాజానికి మార్గదర్శకం*
- `సమానత్వం, సేవా భావం ఆచరణలోకి తేవాలి*



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ - 26 ప్రజా జ్యోతి;**ఐడీఓసీ పెద్దపల్లిలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ తెలిపారు. ఆదివారం ఐడీఓసీ పెద్దపల్లిలో యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వాసరి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా *కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ మాట్లాడుతూ,* వాసవి మాత బోధనలు సమాజంలో సమానత్వం, సేవా భావం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు.మహానీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన, పర్యాటక శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయుడు మహేష్ పిన్లాండ్ పర్యటన విజయవంతం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని హై స్కూల్లో బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఉడుత మహేష్ చంద్ర ఎక్స్పోజర్ విజిట్ విజయవంతంగా ముగిసింది. ఐదు రోజుల పాటు అంతర్జాతీయ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఎక్స్పోజర్ ఫిన్లాండ్ దేశంలో నిర్వహించారు. ఇల్లంతకుంట మండలం నుండి ఉపాధ్యాయుడు మహేష్ చంద్రకు ఈ అవకాశం దక్కడంతో మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పిసా (PISA)సర్వేలో అగ్రస్థానంలో నిలిచిన ఫిన్లాండ్ బోధన వ్యవస్థ విధి విధానాలను, శిక్షణ పద్ధతులను, పాఠశాల వ్యవస్థ అధ్యయనం చేసేందుకు వెళ్లినట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా తక్కువ సమయంలో ఎక్కువ బోధన, క్రీడలపై ప్రత్యేక దృష్టి, సమానత్వ బోధన, ప్రైవేటు పాఠశాలలో కాకుండా, ప్రభుత్వ పాఠశాలల పైన కేంద్రీకృతం కావడం, మొదలగు అంశాలను చర్చించినట్టు పేర్కొన్నారు. మొత్తం ఫిన్లాండ్ పర్యటనలో ఐదు రోజులపాటు చర్చించిన, నేర్చుకున్న, పరిశీలించిన అంశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని ఉపాధ్యాయుడు మహేష్ చంద్ర వివరించారు. వీరితో పాటుగా తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్షియల్ కార్యదర్శి సిక్తా పట్నాయక్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, సి ఈ ఆర్ టి డైరెక్టర్ మేష్ ,పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.



## జనగణనలో వివరాలను నమోదు చేసి ప్రారంభిస్తున్న మారుతి రెడ్డి.

**గంభీరావుపేట, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** :జనగణలో ప్రజల అందరూ భాగస్వాములు కావాలని మేజర్ గ్రామ సర్పంచ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి,మల్లుగారి పద్మ నర్సయ్య గౌడ్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం జనగణనలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి తోపాటు మరియుసర్పంచ్ పద్మ ఇంట్లో తహసీల్దార్ మారుతిరెడ్డి ఆధ్వర్యంలో స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని వారి కుటుంబ వివరాలను నమోదు చె సుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...ప్రజలు అందరూ జనగణనలో పాల్గొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన 35ప్రశ్నలకు సంబంధించిన కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదుచేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో మనకు అందాలంటే, ఇంటితో పాటు కుటుంబానికి సంబంధించిన ప్రభుత్వం అడిగి ప్రతి ప్రశ్నకు సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ మారుతిరెడ్డి. ఆర్లు సత్యనారాయణ, ప్రశాంత్, మాజి జడ్పిటిసి మల్లుగారి నర్సయ్య గౌడ్. టెక్నికల్ అసిస్టెంట్ దేవరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ కు ఘన నివాళులు

**ధర్మారం,ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏఎంసీ చైర్మన్ రూపుల నాయక్, డైరెక్టర్లు సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధికి 10 లక్షల విరాళం



**వేములవాడ,ఏప్రిల్,26:ప్రజాజ్యోతి.** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి మరియు విస్తరణ కార్యక్రమాల కోసం భక్తులు విరాళాలు అందజేస్తున్నారు.ఈ క్రమంలో హైదరాబాద్‌లోని సోమాజిగూడకు చెందిన భక్తులు నీలగిరి శ్రీ శంకర్రావు, శ్రీమతి ప్ర సూన దంపతులు ఆలయ అభి వృద్ధి కోసం రూ.10 లక్షల విరా ళాన్ని అందజేశారు. ఈవిరాళాన్నివారుదేవస్థానంకార్య నిర్వాహణ అధికారికి సమ ర్పించారు. దేవస్థానం అధికారులు దాతలకు కృతజ్ఞతలు తెలియ జే సి, స్వామి వారి తీర్థ ప్రసాదంలు అందజేసి స్వామి వారి శేష వస్త్రం తో సన్మానించి ఆశీర్వాదాలు అందజేశారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలకు సాకారం



**వీణవంక, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి ):**హుజూరాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఆదివారం వీణవంక మండల పరిధిలోని కనపర్తి, ఘన్ముక్ల, నరసింహులపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంగళ హారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి దశలోనే అనేక మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించి, తమ స్వంత ఇళ్ల నిర్మాణం సాధ్యమయ్యేలా సహకరించిందని ప్రణవ్ పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ అధ్యక్షులు సాయబ్ హుస్సేన్ నాయకులు, స్థానిక ప్రజలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాలయానికి భక్తుల విరాళం



**వీణవంక, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ):**వీణవంక మండలం వల్భాపూర్ గ్రామ శివాలయానికి భక్తుల సేవాభావం మరొకసారి వెలుగుచూసింది. గ్రామానికి చెందిన పల్లెబోయిన లక్ష్మీ (సంతోష), గాదె వెంకట్రాములు, పల్లెబోయిన శ్రీనివాస్, కోడూరి రాజమౌళి లు కలిసి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం సీలింగ్ ఫ్యాన్లను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు భక్తులు దాతల సేవాభావాన్ని ప్రశంసిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. వేసవి కాలంలో దేవాలయానికి వచ్చే భక్తులకు ఈ ఫ్యాన్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు.దేవాలయ అభివృద్ధికి గ్రామస్థులు ఇలాగే ముందుకు రావడం ఆనందకరమని, మరింత మంది సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని గ్రామ పెద్దలు కోరారు.




## వాసవి మాత జయంతి వేడుకలు

**ఇల్లందకుంట ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాsసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు ఇల్లందకుంటలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు, ఆర్చనలు నిర్వహించి వాసవి మాతకు భక్తులు మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా వాసవి మాత బోధించిన అహింస, ఐక్యత, సామాజిక సమరసత వంటి విలువలను సభ్యులు గుర్తుచేసుకున్నారు. సమాజంలో శాంతి, సహనం, పరస్పర గౌరవం పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రసంగకర్తలు వివరించారు.కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ వేడుకలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కండెం వేణు, కోశాధికారి గుండా అన్వేష్, రీజినల్ సెక్రటరీ గుండా కేదారి, పూర్వ అధ్యక్షుడు వంగల ప్రవీణ్ కుమార్, పూర్వ కార్యదర్శి గుండా శ్రీనివాస్, దేవునూరు వెంకటేశ్వర్లు, మాడిశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పరుగులో ఇల్లందకుంట

**ఇల్లందకుంట ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):**5వ వార్డులో బోర్ మోటార్ ఏర్పాటు - ప్రజల్లో ఆనందంఇల్లందకుంట గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజల తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని, 5వ వార్డులో గ్రామపంచాయతీ నిధులతో కొత్త బోర్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ చర్యతో ఆ ప్రాంత ప్రజలకు నిరంతరంగా శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రానుంది.గతంలో తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న వార్డువాసులకు ఈ బోర్ మోటార్ ఎంతో ఉపశమనాన్ని కలిగించనుంది. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి, వెంటనే చర్యలు తీసుకోవడం గ్రామపంచాయతీ ప్రధాన లక్ష్యమని స్థానిక నాయకులు తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా సురేష్, 5వ వార్డు మెంబర్ దయ్యాల లక్ష్మీ (రంజిత్) పాల్గొన్నారు. అలాగే పల్లెర్ల శ్రీకాంత్, పెద్ది శంకర్, దంసాని శ్రీదర్, కాచు రాజయ్య, సాని సంపత్, కమల్ల కొమురయ్య, పెద్ది శివ పాల్గొన్నారు

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

- రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం*



**గంగాధర ఏప్రిల్ 26: (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల సూచించారు. గంగాధర మండలంలోని హిమ్మత్ నగర్, రంగారావుపల్లి, ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్, గంగాధర బూరుగుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కేంద్రాలకు తీసుకువచ్చిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురికా వద్దని పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి, వారి బ్యాంకు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి రజిత , ఎంపీడీవో రాము,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సింగల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు బీర్ల ఆనందం, దాసరి శంకరయ్య, రెండ్ల శ్రీనివాస్,కడారి రేణుక కనకయ్య, వేముల భాస్కర్, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, సాగి అజయ్ రావు, మేర్జ కొండయ్య, కర్ర బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మన్నెంపల్లి శివారులో అగ్ని ప్రమాదం

**తిమ్మాపూర్ ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి ):**-కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ శివారు ప్రాంతంలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు తుంగకు నిప్పు అంటించడంతో మంటలు చెలరేగాయి. దీంతో పక్కనే ఉన్న వరి పంటలు అంటుకునే ఆస్కారం ఉందని రైతులు సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సర్పంచ్ వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి మంటలను అదుపు చేయడంతో ఎలాంటి పంట నష్టం జరగలేదు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండా కాలంలో జరిగే ప్రకృతి విపత్తు కారణాల వల్ల సంభవించే ప్రమాదాలను ముందుగా గుర్తించినట్లయితే నష్టాలను తగ్గించుకోవచ్చు అని తెలిపారు.ఈ సందర్భంలో ఫైర్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఆహ్వాన కరపత్రం విడుదల.

**ధర్మారం, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పత్తిపాక ఆలయ కమిటీ సభ్యులు రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి క్యాంపు కార్యాలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కరపత్రాలు ఆవిష్కరించారు.మంత్రిని శ్రీ లక్ష్మీనరసింహస్వామి మహా జాతరకు రావాలని ఆహ్వానించారు.29వ తేదీ బుధవారం రోజున స్వామివారి పాలపోరుక కార్యక్రమం, 30వ తేదీ రోజున శ్రీశ్రీశ్రీ శ్రీహరి మౌన స్వామి రోటి గూడెం గారిచే హోమ 18కుండములచే గీత పారాయణ హోమం జరుపబడును. ఉదయం 11 గంటలకు స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించబడును. మే, ఒకటవ తేదీ రోజున స్వామి వారి రథ మహోత్సవ వేడుక జరుగును. పెద్ద సంఖ్యలు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరలో పాల్గొనాలని కోరారు. నోముల వెంకట్ రెడ్డి,నీలం నర్సయ్య,ఏధుల్ల. అంజయ్య,పూసాల మల్లేశం, శైనేని రవి,బద్దం నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**వేములవాడ,ఏప్రిల్,26:ప్రజాజ్యోతి.**
పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..



## కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం

**కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం**

**తిమ్మాపూర్ ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి ):-**
రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేశామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.
**ఆదివారం తిమ్మాపూర్**
మండలం పర్లపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి దిగుబడులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వాటి కొనుగోళ్లను ముమ్మరం చేశామని, ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన చెప్పారు. కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా వెనువెంటనే కొనుగోలు చేసి పంపించాలని ఆయన సూచించారు. రైతులు కూడా ఆమె పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకొని ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని ఆయన రైతులను కోరారు.

## ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్

**తిమ్మాపూర్ ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):**-కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామ పంచాయతీ లో ఆదివారం సర్పంచ్ పొన్నాల సంపత్ తమ సొంత ఖర్చులతో కోతులు పట్టే కార్యక్రమనికి శ్రీకారం చుట్టారు సర్పంచ్ తోడుగా వార్డు సభ్యులు తమ సహకారాన్ని అందించారు. ప్రజలకు పెద్ద సమస్యగా ఉన్న సమస్యను పరిష్కరిస్తున్న సర్పంచ్ వార్డు సభ్యులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. మహాత్మనగర్ గ్రామం ఎంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నేదునూరి గంగారాజం , అడిచెర్ల కనకమల్లు, బోయిని వెంకటేష్, ప్రజలు ఎడ్ల అంజిరెడ్డి, మునిగంటి రాజేందర్,కన్నం అనిల్, పొన్నాల తిరుపతి, దైవల శ్రీకాంత్, పార్శారం, కట్ట భూమయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత జయంతి

**వేములవాడ,ఏప్రిల్,26:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస, ధర్మం మరియు త్యాగానికి ప్రతిరూపమైన వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు చూపుతున్నచొరవఅభినందనీయమని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వాసవి మాత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో ఆర్యవైశ్య సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మరియు పట్టణ ప్రముఖులు, పాల్గొనిఅమ్మవారినిదర్శించుకున్నారు.



## ధర్మారంలో పోచమ్మ బోనాలు

**కొనరావుపేట, ఏప్రిల్.26(ప్రజజ్యోతి)** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో రేణుక దేవి ఎల్లమ్మ జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున పోచమ్మ భవనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బైండ్ల వారి డప్పు చప్పుళ్ళ మధ్య మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని పురవీధుల నుండి తిరుగుతూ పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కలు మొక్కరు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల బంధువులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ధర్మారం,ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి న్యూస్):**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని విద్యాభారతి పాఠశాలలో 24 ఏళ్ల క్రితం విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున అత్యంత ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా అప్పటి పాఠశాల కరస్పాండెంట్, పాఠశాల వ్యవస్థాపకులు గోనె లక్ష్మీనారాయణ హాజరయ్యారు.వీరితో పాటు ఉపాధ్యాయులు గన్ను సత్యనారాయణ రెడ్డి,నూతి నరసింహాచారి,నూతి మల్లన్న,రొడ్డ ఉపేందర్,సంభోజీ రాజేష్,తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.పాత మధుర జ్ఞాపకాలు అందరినీ నాటి రోజుల్లోకి తీసుకెళ్లింది.గన్ను సత్యనారాయణ రెడ్డి,నూతి నరసింహాచారిలు మాట్లాడుతూ,తమ శిష్యులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదగడం చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల తరపున పాఠశాల అభివృద్ధికి మరియు పేద విద్యార్థులకు సహాయార్థం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు.పాఠశాలలో తాము పొందిన క్రమశిక్షణ, విలువలు తమ జీవితాలను తీర్చిదిద్దాయని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఇలాంటి సమ్మేళనాలు ప్రతి ఏటా నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు.సహపంక్తి భోజనంతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు గ్రామ పెద్దలు,పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.